# నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం




**మల్లంపల్లి మండలం, జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ & మెడికల్ సెల్ వింగ్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ రవి బాబులను మల్లంపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల రవి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాచర్ల రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రవి బాబు సేవలను గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఇద్దరు నాయకులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేషంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు, ఉప సర్పంచ్ అంకం సురేష్, జిల్లా జనరల్ సెక్రటరీ దేవేందర్ చారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చిట్టిరెడ్డి రామ్‌రెడ్డి, వార్డు సభ్యులు గొల్లిన సారంగపాణి, కొంగరి నరేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతే తొలి ప్రాధాన్యం

**బస్సుల్లో బ్రేక్‌డౌన్‌లకు తావులేకుండా చర్యలు**

**ఆర్టీసీ ఈడీ సోలోమన్**

**సత్తుపల్లి డిపో తనిఖీ.. ఉద్యోగులతో సమావేశం, వనమహోత్సవంలో మొక్కల నాటకం ప్రయాణికుల సేవల మెరుగుదలపై దిశానిర్దేశం**







**సత్తుపల్లి, జులై 6 (పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ సోమవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపో గ్యారేజీలో ఉద్యోగులతో సమావేశమై బస్సుల నిర్వహణ, ప్రయాణికుల భద్రత, ఆదాయ వృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఖమ్మం రీజినల్ మేనేజర్ సాయిరాంతో కలిసి వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటారు. తరువాత బస్టాండ్‌ను పరిశీలించిన ఈడీ సోలోమన్, డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణకు పలు సూచనలు చేశారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లు ప్రతి ట్రిప్‌కు ముందు బస్సుల సాంకేతిక పరిస్థితిని తప్పనిసరిగా పరిశీలించాలని, ముఖ్యంగా ఎలక్ట్రికల్ లోపాలు, బ్రేక్‌డౌన్‌లకు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు, హైదరాబాద్ సాంకేతిక నిపుణులతో తరచూ టెక్నికల్ సెమినార్లు నిర్వహించాలని ఆదేశించారు. డిపో ఆర్థికంగా బలోపేతం కావాలంటే ఆదాయం, వ్యయంపై సమాన దృష్టి అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రెస్ట్‌రూమ్‌లు, విశ్రాంతి సమయం వంటి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రయాణికులకు బస్సుల సమయాలపై స్పష్టమైన సమాచారం అందించేందుకు డ్రైవర్లు, కండక్టర్ల ద్వారా వెల్‌కమ్ గ్రీటింగ్స్‌తో పాటు అవసరమైన వివరాలు తెలియజేస్తున్నామని, దీనికి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రయాణికుల సూచనలను స్వీకరించి సేవలను మరింత మెరుగుపరుస్తున్నామని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అలాగే ఓపీఆర్ఎస్ సేవలు, గమ్యం యాప్, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ ద్వారా ముందస్తు రిజర్వేషన్ సదుపాయాలను ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సాయిరాం, డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణేష్ నగర్ అభివృద్ధికి రూ.23.50 లక్షలు..

**- శరవేగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం: డివిజన్ ఇంచార్జ్ అల్లే సాయికిరణ్**



**ఖమ్మం, ప్రతినిధి జులై 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ):**నగరంలోని 48వ డివిజన్ గణేష్ నగర్‌లో రూ.23 లక్షల 50 వేల వ్యయంతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, తుమ్మల యుగేందర్ ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి పనులు చేపట్టారాని 48 వ డివిజన్ ఇంచార్జీ అల్లె సాయికిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ నగర్‌లో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి రూ.23 లక్షల 50 వేల నిధులను మంజూరు చేయించారని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనులు పూర్తయిన అనంతరం స్థానికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు జోగు పత్తి ఉపేందర్, బూడిగెం వెంకన్న, సారంగపాణి, కొయ్య బాలాజీ, శాసనాల తరుణ్, జహీర్, యాకలక్ష్మి, హరీష్ దొంతగాని, మల్సూర్, రామకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వ భరోసా..

**ఖమ్మంలో 300 మందికి రూ.88.78 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**ఖమ్మం, ప్రతినిధి జూలై 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** అత్యవసర వైద్య చికిత్సల కోసం ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అండగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్‌లో ఉన్న ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 300 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.88,78,600 మేర ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ చౌదరి తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా పేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా మారిందని చెప్పారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో పార్లమెంట్ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన సీఎంఆర్ఎఫ్ సాయం అందేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. లబ్ధిదారులకు అల్పాహారం, భోజన ఏర్పాట్లుచెక్కులు అందుకోవడానికి వచ్చిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎంపీ రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేయడం విశేషంగా నిలిచింది.

# తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి: ఎస్పీకి డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ వినతి



**ములుగు, జూలై 6(పిసిడబ్ల్యూ న్యూస్):** తనపై ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తూ, తన అనుమతి లేకుండా ఫోటోను ఉపయోగించి సోషల్ మీడియా, ప్రింట్ మరియు ఈ–పేపర్లలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్‌కు సోమవారం పిటిషన్ అందజేశారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ, గత కొద్ది రోజులుగా తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా ఎటువంటి ఆధారాలు లేకుండా కొందరు వ్యక్తులు, పలు సోషల్ మీడియా వేదికలు, అలాగే కొన్ని ప్రింట్ మరియు ఈ–పేపర్లలో తన ఫోటోను ఉపయోగించి తప్పుడు వార్తలను ప్రచురిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, వైస్ చైర్మన్ రియాజ్ మీర్జా, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, ములుగు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నల్లెల భరత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళి**

**అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహా నాయకుడు జగ్జీవన్ రామ్:**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**1971 ఇండో-పాక్ యుద్ధంలో రక్షణ శాఖ మంత్రిగా దేశ విజయానికి కృషి చేసిన గొప్ప నాయకుడు: స్మరించుకున్న కాంగ్రెస్ నేతలు**





**కరీంనగర్ టౌన్ జులై 6(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు హాజరై కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పుల అంజన్ ప్రసాద్ తో పాటు పలువురు నాయకులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని విదేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త ఈ దేశానికి మాజీ ఉప ప్రధానిగా మరియు అనేక మంత్రిత్వ శాఖలకు మంత్రిగా పనిచేసి ఈ దేశ అభివృద్ధి కోసం, పరిముఖ్యంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి ఆ రోజు 1971లో ఇండో - పాక్ యుద్ధం జరిగినప్పుడు మన దేశం గెలవడానికి అనేక విధంగా సహాయ సహకారాలు అందించినటువంటి గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్, అయిన జీవించినంత కాలం ఈ దేశం కోసం, దళిత జాతి కోసం, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి ఈరోజు వర్ధంతి సందర్భంగా వారికి యావత్ కాంగ్రెస్ పార్టీ అంతా కూడా ఘనంగా నివాళులు అర్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్,వెన్న రాజ మల్లయ్య, సురేందర్ రెడ్డి, వంగల విద్యాసాగర్, కళ్ళపల్లి బాలరాజు, వెన్నం రజిత రెడ్డి, ఫహద్, కంకణాల అనిల్ కుమార్, మనోజ్, మాదాసు శ్రీనివాస్, జీడి రమేష్, ఇమ్రాన్, జూపాక సుదర్శన్, వీర దేవేందర్, ఇమ్రాన్ ఘని, సుంకరి గణపతి, సరిల్లా రతన్ రాజు, సత్తినేని శ్రీకాంత్, కిరణ్ రెడ్డి, షబానా మహమ్మద్ అనీఫ్, ఇమామ్, మాలోతు మహాలక్ష్మి, బషీరుద్దీన్, పాషా, శిల్ప, పెంట శేఖర్, కర్రె శ్రీనివాస్, పాల్గొన్నారు.

